# టైమ్స్ ఆఫ్ వార్త


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 14 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 192 పేజీలు 08 వెల : 6/-


# భవిష్యత్తు ఏఐదే..

- 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్య
- మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.15 వేల కోట్లు : మంత్రి శ్రీధర్ బాబు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు-ఏఐ)దేనని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్‌తో కలిసి విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు రాష్ట్రంలో 500 ప్రభుత్వ పాఠశా లల్లో ఏఐ విద్యను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రజా సేవల కోసం ఏఐను ఉపయోగించుకోనున్నట్లు వెల్లడిం చారు. గురువారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఏఐ ఫెసిలిటీ సెంటర్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ అభివద్ధిలో మరో మైలురాయి అని అభివర్ణించా రు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు సీఎం ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏండ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దేనని ఉ ద్ఘాటించారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని మెరుగైన ఉద్యోగాలు లభించను న్నాయని తెలిపారు. మైక్రోసా ఫ్ట్ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతో పాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటైన ఫెసిలిటీ సెంటర్ ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందని వివరించారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల వారికున్న నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.15 వేల కోట్లు : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం రూ.15 వేల కోట్లతో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

మిగతా 8లో..



## విభజనకు ముందు మిగులు..
# ఇప్పుడు అప్పుల కుప్ప

- తెలంగాణపై కేంద్రానికి ఎలాంటి వివక్ష లేదు : ఆర్థిక మంత్రి నిర్మల

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మిగులు బడ్జెట్‌తో ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణను, ప్రస్తుతం అప్పుల కుప్పగా మార్చారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని తప్పుపట్టడం లేదంటూనే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశారు. అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నిధుల కేటాయింపు, సహకారం విషయంలో అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూస్తున్నామని, ఎలాంటి వివక్షచూపడం లేదని వివరించారు. గురువారం రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా నిర్మల సీతారామన్ తెలంగాణకు కేటాయించిన నిధులు, ప్రాజెక్ట్‌లు, ఆర్థిక సహాయం, విభజన చట్టంలోని హామీల అమలుపై వివరణ ఇచ్చారు. కేంద్ర మంత్రి ప్రసంగానికి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లు అడ్డుపడుతూ.. విభజన చట్టం హామీల అమలులో రాష్ట్రానికి అన్యాయం చేశారని నినాదాలు చేశారు. తమకు మాట్లాడే అవకాశమివ్వాలని కాంగ్రెస్ ఎంపీలు కోరగా, డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ నిరాకరించారు. దీంతో కాసేపు సభలో గందరగోళం ఏర్పడింది. కేంద్ర మంత్రి స్పందిస్తూ కాంగ్రెస్ ఎంపీల ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. తెలంగాణకు నిధులు, రైల్వే ప్రాజెక్ట్ కేటాయింపులు, విభజన హామీల అంశాలను సభ్యులకు వివరించారు. రైల్వే బడ్జెట్ కేటాయింపుల్లోనూ అధిక ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

### కేంద్ర హెూం శాఖ నోటిఫికేషన్ జారీ
### రెండేండ్లుగా రాష్ట్రంలో జాతుల మధ్య హింస



**న్యూఢిల్లీ:** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ నెల 9న ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేసిన నాలుగు రోజులకు ఈ పరిణామం సంభవించింది. మణిపూర్ అసెంబ్లీని సస్పెండ్ చేస్తున్నట్టు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగే పరిస్థితులు కనిపించడం లేదని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అభిప్రాయపడ్డారని ఆ నోటిఫికేషన్ పేర్కొంది. అందువల్ల రాజ్యాంగంలోని 356వ అధికరణ కింద సంక్రమించిన అధికారాలు, అలాగే తనకు గల ఇతర అన్ని అధికారాలను వినియోగించుకుంటూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని విధులను, అలాగే గవర్నర్‌కు గల అధికారాలను అన్నింటినీ రాష్ట్రపతి స్వీకరిస్తున్నట్టు ఆ నోటిఫికేషన్ పేర్కొంది. బీరెన్ సింగ్‌కు వారసుడిని కనుగొనడానికి ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. గత ఆదివారం బీరెన్ సింగ్ గవర్నర్ అజరు కుమార్ భల్లాను కలిసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం కొత్త ముఖ్యమంత్రి పేరును ఖరారు చేయడానికి బీజేపీ బిజెపి నాయకుల వరుస సమావేశాలు ప్రారంభ మయ్యాయి. మణిపూర్ ఇన్‌చార్జి సంబిత్ పాత్రా సీనియర్ బీజేపీ నాయకులతో టచ్‌లో ఉన్నారు. అయితే బీజేపీ పగ్గాలు చేపడితే పరిస్థితులు మరింతగా చేజారే

మిగతా 8లో..

# వక్ఫ్ బిల్లుపై రభస

- ప్రతిపక్షాల నోట్‌లను చేర్చకుండానే జేపీసీ నివేదికకు ఓకే
- పార్లమెంట్‌లో విపక్షాల ఆగ్రహం..వాకౌట్
- లోక్‌సభలో ఆదాయపు పన్ను సవరణ బిల్లు
- కేంద్రబడ్జెట్ 2025కు ఆమోదం



**న్యూఢిల్లీ :** వక్ఫ్ సవరణ బిల్లుపై నివేదికకు పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య మూజు వాణి ఓటుతో ఆమోదం లభించింది. గురువారం లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నో త్తరాలు నిర్వహిం చేందుకు ప్రయత్నించారు. సభ ప్రారంభ మైన నాలుగు నిమిషా ల్లోనే వక్ఫ్ బిల్లుపై జేపీసీ రిపోర్టులో ప్రతిపక్షాల నోట్‌లను చేర్చ లేదంటూ ప్రతిపక్షాలు ఆం దోళన చేపట్టాయి. తీవ్ర గందర గోళం నెలకొనడంతో మధ్యా హ్నం 2 గంటల వరకు సభను వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమవ్వగానే 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై అధ్యయన నివేదికను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చైర్మెన్ జగదాంబికా పాల్ ప్రవేశపెట్టారు. తమ అసమ్మతిని నివేదికలో జత చేయలేదని, అది వాస్తవమైన నివేదిక కాదని, కేవలం బీజేపీ, మిత్ర పక్షాల నివేదిక మాత్రమేనని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తూ ఆందోళనకు దిగారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోట్‌లను నివేదికకు జత చేయడంలో తమ పార్టీకి అభ్యంతరమేమీ లేదని ప్రకటించారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష సభ్యులిచ్చిన అసమ్మతి నోట్‌లను జేపీసీ నివేదికకు జత చేయాలని సూచించారు. అనంతరం లోక్‌సభను మార్చి 10 (సోమవారం)కి వాయిదా వేశారు.

మిగతా 8లో..

# పింక్ బుక్ రాజకీయాలను తెరలేపిన ఎమ్మెల్సీ కవిత

- రాహుల్ గాంధీ ప్యాకెట్ లో రాజ్యాంగం పెట్టుకుని తిరుగుతుంటారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాస్తూ అక్రమ కేసులు..
- తమ కార్యకర్తలను వేధిస్తున్న వారందరి పేర్లు పింక్ బుక్ లో రాసుకుంటున్నాం
- అధికారంలోకి వచ్చాక అందరి లెక్కలు తీసి ఇంతకింత చెల్లిస్తామని హెచ్చరించిన కవిత
- కమిషన్ల గోల ఆపేసి. అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన అంశాలను మెరుగుపరచండి
- జనగాం, భువనగిరి మీడియా సమావేశాలలో ప్రభుత్వానికి హెచ్చరించిన కల్వకుంట్ల కవిత



**టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్**

పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాకెట్లో రాజ్యాంగాన్ని పెట్టుకొని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా ప్రచారం చేస్తుంటే ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ తిరుగుతున్నాడని రాష్ట్ర బిఆర్ఎస్ నాయకురాలు, ఎం ఎల్ సి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. గురువారం జనగాం, యాదాద్రి భువనగిరి కేంద్రాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ట్విట్టర్, ఫేస్ బుక్ వంటి వాటిలో ముఖ్య మంత్రి వ్యతిరేకంగా ఎవరైనా పోస్టు పెట్టితే తెల్లవారేసరికి వారి గృహాల ముందు పోలీసు వాలిపోతున్నారని కవిత గుర్తు చేశారు. అందుకు నిదర్శనం తమ పార్టీ కోఆర్డినేటర్ మనోజ్ పై కేసులు నమోదు చేసి వారి కుటుంబ సభ్యులను భయ భ్రాంతుల గురి చేయడమే గాక 16 రోజులపాటు జైలు పాలు చేశారని కవిత గుర్తు చేశారు. తాము తమ పార్టీ కార్య కర్తలను కాపాడుకుంటూనే తమ కార్యకర్తలను వేధిస్తున్న వారి పేర్లను పింక్ బుక్కు లో రాసుకుంటున్నామని ఆమె వివరించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తమకు లెక్కలు ఎలా రాయాలో నేర్పించారని, మేము కూడా అధికారంలోకి వచ్చిన అనంతరం అందరి లెక్కలు తీసి ఇంతకింత చెల్లిస్తామ ని కవిత హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కరెంటు కోతల పరిస్థితి దీపం కింద చీకటిలా ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ 14 నెలల విధ్వంస పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆందోళన గురవుతున్నారని ఆమె వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు పంట పెట్టుబడి చెల్లించకపోవడంతో ఒక విధంగా ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్ళుగా చేసిని ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని నిషితగా విమర్శించారు. అన్ని వర్గాల వారికి చెందిన అంశాలను పరిష్కరించడం వదిలి, కమిషన్ల గోల లో కొట్టుమిట్టాడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం కమిషన్ల గోల ఆపేసి కరెంటు కోతల పరిస్థితి మెరుగుపరిస్తే అన్నదాతలు బాగుపడతారని ఆమె హితవు.కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని చెరువులన్నిటిని

మిగతా 8లో..

# 19న బిఆర్ఎస్ భేటీ

### విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆదేశం



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బిఆర్ఎస్ పార్టీ రా ష్ట్రకార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఈనెల 19వ తేదీన నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ అధినే త కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె.టి.రామారావును ఆదేశించారు. అధినేత ఆదేశాల మేరకు వచ్చే బుధవారం మధ్యాహ్నం 1 గంటనుండి నగరంలోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో పార్టీ వి స్తృత స్థాయి సమావేశం జరగనున్నది. అధినేత కెసిఆ ర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, కార్పోరేషన్ చైర్మ న్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు,డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలతో కూడి న విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపా రు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల ని ర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ ని ర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై సమావేశంలో విస్తృతస్థాయిలో చర్చించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అ నుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్ర భుత్వ వైఫల్యాలమీద

మిగతా 8లో..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-02-2025
2

## టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మూర్ఛ వ్యాధిపై అవగాహన




### లయన్ స్టిక్ ఇయర్ క్యాలెండర్ లిఆఫ్ ఈవెంట్

**టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

టిచర్స్ లయన్స్ క్లబ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో ఏపిలెప్సి (మూర్ఛ వ్యాధి) (లయన్ స్టిక్ ఇయర్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్) సందర్భంగా దాట్ల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టీచర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో వెలిదె సురేష్ కుమార్ మాట్లాడుతూ స్థానిక పిహెచ్సి వైద్యులు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ప్రపంచ ఏపీలేప్సి( మూర్ఛ వ్యాధి) దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మూర్ఛ వ్యాధి సమస్యలు దాని నివారణ మార్గంపై విద్యార్థులకు వివరించడం జరిగింది. మూర్ఛ వ్యాధి వచ్చినప్పుడు పిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, వ్యాధిపట్ల అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన, వడదెబ్బ కలిపితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డి వార్మింగ్ డే పై అవగాహన, వివిధ ఆరోగ్య సమస్యలపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ ఏపీలేప్సి దినోత్సవం సందర్భంగా టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాట్ల పాఠశాల విద్యార్థులకు మూర్ఛ వ్యాధిపై, వివిధ ఆరోగ్య సమస్యలపై వివరించడం జరిగిందన్నారు. టీచర్స్ క్లబ్ వివిధ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. టీచర్స్‌లో సేవే మార్గం సేవే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్, ప్రధాన కార్యదర్శి వెలిదె సురేష్ కుమార్, స్థానిక వైద్య సిబ్బంది కమల, మణెమ్మ, కవిత కృపమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకం దొంగలపాలు

### పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు

### సిపిఎం పర్యటనలో వెలుగు చూసినా బాగోతం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**



గత మూడు సంవత్సరాలుగా చెన్నూరు నియోజకవర్గంలోని బోరంపల్లి, కొల్లూరు గ్రామాలలో వ్యవసాయ మోటర్లు, పైపులు, కోట్ల విలువ చేసే కొల్లూరు ఎత్తిపోతల పథకం సామాగ్రి దొంగల పాలు అవుతున్న, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించు కోవడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, ఐఆర్పిపి నాయకులు కామిల్లా జయరావ్ లు ఆరోపించారు. గురువారం సిపిఎం, ఐఆర్పిపి ఆద్వర్యంలో కొల్లూరు, బోరంపల్లి గ్రామాలను పర్యటించారు. ఈ పర్యటనలో చోరీకి గురైన మోటర్లు, ఎత్తిపోతల పథకం ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో దొంగతనాలు విపరీతంగా పెరిగిపోతూ, రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. మోటర్లు, పైపులు, సోలార్ బ్యాటరీలు, వాహనాల బ్యాటరీలు, పత్తి, మిర్చి బస్తాలు దొంగలు కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో 614.40 లక్షల రూపాయలతో 1745 ఎకరాలకు సాగునీరు అందిస్తున్న కొల్లూరు, బోరంపల్లి ఎత్తిపోతల పథకం పంపులు, ట్రాన్స్ఫార్మర్ లను 2020 నుంచి కాళేశ్వరం బ్యాక్ వాటర్ ముంపులో మునిగిపోవడానికి ఆసరా చేసుకున్న దొంగలు కాజేస్తున్నారని ఆరోపించారు. 1745 ఎకరాల భూమికి గత మూడు సంవత్సరాల నుంచి చుక్క నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కోట్లాది రూపాయల సొత్తు దొంగల పాలవుతున్న రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతా జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వీరి నిర్లక్ష్యం మూలంగా రైతులు వ్యవసాయ చేయడానికి భయపడుతున్న దుస్థితి కొనసాగుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకొని, దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి, దొంగతనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఐఆర్పిపి నాయకులు రాతిపల్లి నగేష్, కుందారపు చంద్రన్న, సిపిఎం చెన్నూరు ఏరియా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అవుతారు

- బిజెపి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్
- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**



జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఉద్యోగులు, నిరుద్యోగం, యువత, ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుకలు అవుతారని బిజెపి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ లు తెలిపారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హొటల్ సుచిత్ర ఇన్ లో మంచిర్యాల జిల్లా స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, జిల్లా నాయకులు రఘునాథ్ వెరబెల్లి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పాయల్ శంకర్,పాల్వాయి హరీష్ లు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే యువతకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆరోపించారు. అదేవిధంగా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు డిఏ, పీఆర్సీ, పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను, కాంట్రాక్టు ఉపాధ్యాయులను అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా వారిని మోసం చేశారని ఆరోపించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే నిరుద్యోగ యువత, ఉపాధ్యాయుల పక్షాన వారి గళాన్ని అసెంబ్లీలో వినిపించి,వారి సమస్యలకు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముల్కల్ల మల్లారెడ్డి, రావుల రామనాథ్, గోనె శ్యామ్ సుందర్ రావు, రజనీష్ జైన్, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్,కొయ్యల ఏమాజీ, అరుముళ్ల పోషం, మున్నా రాజా సిసోడియా,బుస నర్సింహులు, సునీల్ రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి, అమరరాజుల శ్రీదేవి, జోగుల శ్రీదేవి లు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరంపై దాడి..



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**

జిల్లాలోని భీమారం మండల కేంద్రమైన భీమారం గ్రామ శివారులోని ఆర్కేపల్లికి వెళ్లే దారిలో అక్రమంగా గుడుంబా కాస్తున్నట్లు లభించిన నమ్మదగిన సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులతో కలిసి గుడుంబా స్థావరంపై దాడి చేయడం జరిగిందని జైపూర్ ఎస్ఐ శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఈ దాడిలో రెండు లీటర్ల గుడుంబా, సుమారు 70 లీటర్ల బెల్లం పానకం,గుడుంబా తయారీకి సంబంధించిన ముడి సరుకు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సత్తిరెడ్డి, అశోక్, నిహాల్, రాజకుమార్, ఎక్సైజ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–**

పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తుంగపిండి రాజలింగు ను గురువారం మున్సిపల్ కార్యాలయంలో మాదిగల హక్కుల దండోరా సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి,ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి,పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు,మందమర్రి లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయ కుమార్, నాయకులు సుద్దాల జనార్ధన్, ఇడిగిరాల ప్రసాద్, జిల్లా కార్యదర్శి కన్నెపల్లి నవీన్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గోగర్ల శేఖర్,కొలుగూరి పృథ్వీరాజ్ లు పాల్గొన్నారు.

## పెద్ద పోచమ్మ ఆలయ భూమి పూజ..



**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**

బోధన్ పట్టణంలోని 16వ వార్డులో గురువారం మహాలక్ష్మి ట్రస్ట్ పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పెద్ద పోచమ్మ ఆలయ పునఃనిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. 25లక్షల వ్యయంతో శిథిలావస్థకు చేరిన పెద్ద పోచమ్మ ఆలయ పునఃనిర్మాణం చేపడుతున్నట్లు పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పట్వారీ, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి గమర పేట శ్రీను, ఉపాధ్యక్షులు సూర లింగం, ఉద్మీర్ సాయిలు, సంయుక్త కార్యదర్శులు పోశెట్టి,దండు సంగ్రామ్ ,మారుతి మందిరం చైర్మన్ గుండేడ్ శంకర్, పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 36 మందికి కంటి శస్త్ర చికిత్స కొరకు రేకుర్తికి తరలింపు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**

కరీంనగర్ జిల్లా రేకుర్తి కి చెందిన డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ వైస్ చైర్మన్ చిదురా సురేష్ సహకారంతో లయన్స్ క్లబ్ శ్రీరాంపూర్ సిసిసి,గోల్డెన్ జూబ్లీ, సఖి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 36 మందిని కంటి శస్త్ర చికిత్స కొరకు రేకుర్తిలోని వైద్యశాలకు తరలించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోరెడ్డి లక్ష్మారెడ్డి తెలిపారు.గురువారం జిల్లాలోని శ్రీరాంపూర్ సిసిసి లో గల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పోరెడ్డి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,ఈ శిబిరంలో వంద మంది తమ పేర్లు నమోదు చేసుకోగా, బీపీ, షుగర్ కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం 36 మందిని

## షిరిడి పరిక్రమలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్

- ద్వారకామాయి చావడివద్ద సాయి భోజన్ పంపిణీ
- అభినందించిన గ్రీన్ అండ్ క్లీన్ షిరిడి ఫౌండేషన్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**

పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రం షిరిడీలో జరిగిన షిరిడి పరాక్రమ–2025 కార్యక్రమంలో జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం కేంద్రంగా నిర్వహిస్తున్న భాయిజమ్మ సాయి సేవా ట్రస్టు పరివారం భాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమం కోసం ట్రస్టు పరివారం ముందస్తుగా షిర్డీకి బయలుదేరి వెళ్లినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సాయి భక్తులందరికీ షిరిడి పరిక్రమ–2025లో శ్రీ సాయి పవిత్ర స్పర్శతో షిరిడి గ్రామంలోని ప్రతి మట్టి కణం పావనమైందన్నారు.అణువణువునా సాయి మార్గాన్ని ప్రబోధించే షిర్డీ పరిక్రమ చేసి, ప్రతి సంవత్సరం షిరిడి సాయిబాబా సంస్థాన్ షిరిడి గ్రామ ప్రజలు,గ్రీన్ అండ్ క్లీన్ షిరిడి ఫౌండేషన్,ఈ మహత్తర యాత్రని నిర్వహిస్తున్నారని వివరించారు. గురువారం ఖండోబా ఆలయం నుండి ఉదయం ప్రారంభమయిన ఈ యాత్ర బాబా గోధుమ పిండి జల్లి, కలరా మహమ్మారిని తరిమేసిన షిర్డీ గ్రామ పొలిమేరల గుండా సాగిందని తెలిపారు.14 కిలోమీటర్లు సాగిన ఈ యాత్రలో కుల,మత,జాతి ప్రాంతాలకు అతీతంగా ఎంతో మంది భక్తులు సభక్తిపూర్వకంగా పాలుపంచుకున్నారని తెలిపారు. భక్తులచే సాయి కీర్తనలు, భజనలు నృత్యాలతో పాటు ఎన్నో గ్రామాల నుంచి సాయి ట్రస్ట్ పల్లకిలు, సాయి రథాలు ఈ పరిక్రమంలో పాల్గొన్నాయన్నారు. అడుగడుగునా సాయి నామము మారుమ్రోగంగా , ఉవ్వెత్తున భక్తి పారవస్యాలు ఉప్పొంగాయని తెలిపారు. షిరిడి సాయి పరక్రమ కార్యక్రమం మధ్యాహ్నం హారతి అనంతరం షిరిడి సాయి సంస్థాన్ ఆవరణలో ద్వారకమాయి వద్ద గల చావడి ముందు భక్తులకు,అన్నార్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ స్వామ్యం అయిన బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ సభ్యులను గ్రీన్ అండ్ క్లీన్ షిరిడి ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు దుర్గం మారుతి, సాయి శంకర్, గజానంద్ మనీష్ సింగ్,లక్ష్మీనారాయణ, సేవకులు పాల్గొన్నారు.

## బిసిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–**



పట్టణంలో ఇటీవల మాల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో కొంతమంది మాల సంఘం నాయకులు బీసీలను అవమానపరిచేలా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండి స్తున్నామని, వెంటనే వారి వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని, బీసీ సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేమేంతో, మాకంతా అనే నినాదంతో సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గత రెండు దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్న తరుణంలోనే నేడు బీసీల ఐక్యతను గుర్తించిన అన్ని రాజకీయ పార్టీలు బీసీ నినాదంతో ముందుకు వెళ్తుంటే, కొంతమంది మాత్రం బహుజన ఐక్యతకు భంగం కలిగించే విధంగా మాట్లాడటం శోచనీయమన్నారు. బీసీలలో ఐక్యత లేదు, వారికి రాజకీయం తెలియదని అనడం బిసి లను అగౌరవ పరచడమే అని,వారి వైఖరిని ఖండిస్తున్నామన్నారు. బీసీల రాజకీయ చైతన్యాన్ని గుర్తించే నేడు జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడికి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించడం జరిగిందని, అదేవిధంగా మరో జాతీయ పార్టీ అయిన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సైతం కేంద్ర మంత్రిగా రాష్ట్రం నుంచి బీసీ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. బహుజన కులాలు ఏకమై, బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన తరుణంలో కొంతమంది ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని బహుజనలంత ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.ఇప్పటికైనా వారు తమ వైఖరిని మార్చుకొని, బహుజన కులాల పట్ల ఇలాంటి వాఖ్యాలు చేయకూడదని సూచిస్తూ, వెంటనే బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

TIMES OF VARTHA (14-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/14/2025 6:58 AM Page 3



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

### రాజకీయ పార్టీలను కోరిన అదనపు కలెక్టర్ అంకిత్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను పరిశీలించి, ఏవైనా మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ రాజకీయ పార్టీలను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో గురువారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 11వ తేదీన జిల్లాలోని 31 మండలాలు, వాటి పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రక టించామని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. 31 మండలాల పరిధిలో 307 ఎం.పీ.టీ.సీ స్థానాలు ఉన్నాయని, 8,51,770 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ మేరకు మొత్తం 1564 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిలో 400 లోపు ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 122 ఉండగా, 500 లోపు ఓటర్లతో కూడిన పోలింగ్ కేంద్రాలు 362 ఉన్నాయని, 750 వరకు ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 1080 ఉన్నాయని వివరించారు. కొత్తగా ఏర్పాటైన మండలాలను కలుపుకుని మొత్తం 31 మండలాలకు గాను ఒక్కో మండలం వారీగా ఎన్ని ఎంపీటీసీ స్థానాలు, ఎంత మంది ఓటర్లు ఉన్నారు. అందుకు అను గుణంగా ఎన్ని పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందనే వివరాలను అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు స్వీకరించేందుకు గాను అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లోనూ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు గురువారం సమావేశాలు నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు వచ్చిన పక్షంలో వాటిని పరిష్కరించి, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్న, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ పై అవగాహన..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ మండలం తాడుకోల్ గ్రామంలోని ఠాగూర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మోటివేషన్ కెరీర్ గైడెన్స్‌పై ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటివేటర్ పరంధాములు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి, మంచి ఫలితాలు ఏ విధంగా సాధించాలి, అనే అంశాలపై అవగాహన కల్పించారు. మంచిగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మైసయ్య, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర సీనియర్ మహిళ కబడ్డీ జట్టులో గోదావరికి చోటు

### హర్యానాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారిని గోదావరి తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళ జట్టులో చోటును సాధించింది. పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ జాతీయస్థాయి కబడ్డీ జట్టులో స్థానం సంపాదించిన ఎరిగట్ల మండలం బట్టాపూర్ గ్రామానికి చెందిన గోదావరి ఇటీవల హైదరాబాద్ లో జరిగిన సీనియర్ మహిళల అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్ షిప్ లో చక్కని ప్రతిభను ప్రదర్శించి ప్రాబబుల్స్ లో స్థానం సంపాదించింది. ఇందులో భాగంగా గురువారం జరిగిన ఫైనల్ సెలెక్షన్ లో జాతీయస్థాయికి ఎంపికైన వారి జాబితాలో గోదావరి ఉండటం గమనారం. జాతీయ స్థాయికి ఎంపికైన గోదావరి ఈనెల 15 నుంచి 18 వరకు హర్యానా రాష్ట్రం కార్నల్ లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించనుంది. గోదావరి ప్రతిభను గుర్తించి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కాషాణి వీరేశం, మహేందర్ రెడ్డికి నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘ బాధ్యులు ఏ. లింగయ్య, కే. గంగాధర్ రెడ్డి వారిని అభినందించారు. అదేవిధంగా ట్రెజరర్ సురేందర్, హరి చరణ్, వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, శ్రావణ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రాజ్ కుమార్ రెడ్డి, బాదుగుణ గంగారెడ్డి, బోరిగం గంగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ రాజేందర్, వేల్పూర్ శ్రీనివాస్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, తదితరులు జాతీయ క్రీడాకారిని గోదావరిని అభినందించారు.

## అర్ధగణాంక శాఖ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

### నూతన జిల్లా అధ్యక్షుడిగా బి రాజేందర్ ఎన్నిక







**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా అర్ధగణాంక శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక గురువారం నిర్వహించగా, నూతన జిల్లా అధ్యక్షుడిగా బి రాజేందర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్ధగణాంక శాఖ ఉద్యోగుల సమస్యల్ని రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ ఎన్నికల్లో అర్ధగణాంక శాఖ నూతన జిల్లా అధ్యక్షుడిగా బి రాజేందర్ డివైఎస్ఓ,కార్యదర్శిగా ఎస్ సతీష్, కోశాధికారిగా జి అమరేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా పి రమేష్, సంయుక్త కార్యదర్శిగా ఎం కోమలత,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పోచన్న,పబ్లిసిటీ కార్యదర్శిగా శ్రీనివాస, ఈసీ సభ్యులుగా వేణుగోపాల్, ఏ.రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ లు ఏఆర్కె మూర్తి, గురువయ్య , మందమర్రి టీఎన్జీవో యూనిట్ కార్యదర్శి సిహెచ్ సతీష్, ఇతర ఎంపిఎస్ఓలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం

### ముఖ్యవక్తలుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, మహిళా మోర్చా జాతీయ సభ్యురాలు విజయ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్, మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు ఆకుల విజయ ముఖ్య వక్తులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ, తపస్ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభావిత ఓటర్లను గుర్తించి వారితో వ్యక్తిగతంగా పరిచయం పెంచుకోవాలనీ సూచించారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకుని అభ్యర్థి గురించి అవగాహన కల్పించాలని, ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతున్నాయని ఓటర్లకు తెలియజేయాలనీ, ఢిల్లీలో మొదలైన విజయం గల్లీలో కాషాయ జెండా ఎగురావేసే వరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్త అవిశ్రాంతంగా పనిచేయాలనీ, ప్రస్తుత ఎన్నికలు, కొమురయ్యకు చెందినవి కావనీ ఈ ఎన్నికలు ప్రతి బీజేపీ కార్యకర్త భవిష్యత్‌కు పునాది వేసే ఎన్నికలనీ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలిస్తేనే, భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీకి బలమైన స్థానం ఏర్పడుతుందన్నారు. ఈ ఎన్నికలో మనం విజయపథాన్ని ఆదుకోవాలంటే ప్రతి కార్యకర్త కర్తవ్యభోదంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కొండ అశన్న, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక రోజు జైలు శిక్ష పడ్డట్టు ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.ఎడపల్లి మండలం పరిధిలో ఈనెల 4,5 తేదీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిని గుర్తించి కేసు నమోదు చేయగా గురువారం వారిని బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్పసాయి ఎదుట హాజరు పరచామని ఎస్ఐ తెలిపారు. వారిద్దరికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణరెడ్డి తెలిపారు.

## పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్ విడుదల చేయకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తాం

### మెడికల్ సీట్ల కేటాయింపులో బీ, సీ కేటగిరీల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయని పక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రూ.4650 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఫీజులు చెల్లించుకోలేక ఒత్తిడితో చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఎదుర్కొంటున్నారన్నారు. ఒకవైపు పరీక్షలు సమీపిస్తుండగా మరోవైపు ఈ ఫీజు భారం విద్యార్థుల పై పడి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లో పూర్తి ఫీజులు చెల్లిస్తామని బీసీ విద్యార్థులకు షరతులు లేని విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు కానీ నేడు ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరమని, ఇదే సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి వారికి వేల కోట్ల బిల్లు ఒకేసారి శాంక్షన్ చేయడం ఇది దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ విద్యలో కూడా 10000 ర్యాంక్ నిబద్ధత బీసీ విద్యార్థులకు ఎత్తివేస్తామని మాటిచ్చి దాన్ని కూడా నిలుపుకోలేకపోయిందని, డిగ్రీ, ఇంటర్మీడియట్ ఒకవైపు ప్రవేట్ కాలేజీ యజమాన్యాలు విద్యాసంస్థలు నడపలేక తెచ్చిన అప్పులకు వడ్డీలు కూడా కట్టుకోలేని పరిస్థితులలో కాలేజీలు మూతపడే పరిస్థితుల్లో వారు ఉన్నారన్నారు. మరోవైపు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ భారం మోయలేక మానసిక ఒత్తిడి గురవుతున్నారన్నారు.మెడికల్ ప్రవేశాల్లో బి కేటగిరి, సి క్యాటగిరిలో రిజర్వేషన్లు అమలు చేయాలని మొదట ఓపెన్ క్యాటగిరి పిలిచిన తర్వాతనే రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు విద్యార్థులను ప్రవేశాల ద్వారా తీసుకోవాలని కోరారు. పది రోజుల్లో పూర్తి పెండింగ్ ఫీజులు విడుదల చేయకపోతే కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు అదేవిధంగా రాష్ట్ర సచివాలయాన్ని కూడా ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, కొయ్యాడ శంకర్, సంతోష్ కుమార్, బసవరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 38 ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజక వర్గం పోతంగల్ మండలం కోడిచెర్ల గ్రామ శివారులో అక్రమంగా డంపు చేసిన 38 ట్రాక్టర్లు ఇసుకను తాసిల్దార్ గంగాధర్ గురువారం సీజ్ చేశారు. ఈ ఇసుకను ప్రభుత్వ పనుల కోసం డిడి కట్టిన వారికి అలర్ట్ చేస్తామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అయిన వెంట రెవెన్యూ సిబ్బంది, ఉన్నారు.

## 3వ స్పెల్ ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఈఓ రవికుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం**

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో మూడో స్పెల్ ప్రయోగ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. మొత్తం 32 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరుగుతుండగా గురువారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. గురువారం ప్రయోగ పరీక్షలు జరుగుతున్న నిర్మల హృదయ జూనియర్ కళాశాల,క్రిసెంట్ జూనియర్ కళాశాల,ఎస్ఎస్సార్ జూనియర్ కళాశాల, స్టాండర్డ్ జూనియర్ కళాశాల, గోల్డెన్ జూబిలీ జూనియర్ కళాశాల, ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ అస్లామ్,కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 12 కేంద్రాలను తనిఖీ చేశారు.ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి,పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు పరిశీలించి సమీక్షించారు.ఇందులో భాగంగా డీఐఈఓ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించామని,కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించామన్నారు. ప్రతి పరీక్ష నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. లైవ్ కెమెరాల ద్వారా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



### బహుమతులు అందజేసిన మండల విద్యాధికారి శ్రీహరి

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**

గాంధారి మండంలోని వివిధ పాఠశాలల్లో ప్రజ్ఞోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు గాంధారి హై స్కూల్, గండివేట్, పేట్ సంగెం, పాతంగల్ కలాన్, చద్మాల్ తండా పాఠశాలలలో సమావేశాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు ఎస్సే రైటింగ్ రీడింగ్ రైటింగ్ కాంపిటీషన్స్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థుల కు మండల విద్యాధికారి శ్రీహరి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి, రంగారావు, వెంకటేశ్వర్ గౌడ్,హచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-02-2025
4

# విజయ్ విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ సైనికుల కవాతును తలపించింది





- 12వ తెలంగాణ ఎన్సిసి బెటాలియన్
- కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు. పీ. నాయర్
- చంపక్ జట్టుకు 2024 - 25 చాంపియన్షిప్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

విజయ్ హై స్కూల్ విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్ ప్రదర్శన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సైనికుల కవాతును తలపించిందని తెలంగాణ 12వ ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు. పి. నాయర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల విజయ్ హై స్కూల్లో 2024- 25 సంవత్సరానికి గాను నిర్వహించిన 27వ ఇంట్రామ్యూరల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడ ల పట్ల మక్కువను పెంచుకొని క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన విద్యార్థులకు సూచిం చారు. అదేవిధంగా ఉపాధ్యాయులు చూపించిన సన్మార్గంలో నడుచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను చదువులకే పరిమితం చేయకుండా ప్రతి సం వత్సరం ఈ విధంగా పాఠశాల పరిధిలో అంతర్గత క్రీడా పోటీలను నిర్వహించి విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. క్రీడల నిర్వహణతో స్నేహపూర్వక బంధం ఏర్పడటమే కాకుండా ఒక క్రమశిక్షణ అలవర్చుకునేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రాతినిధ్యం వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అయితే 2024 - 25 సంవత్సరానికి ఛాంపియన్ షిప్ అందుకున్న చంపక్ జట్టు సారధులుగా క్రీడా పతాకాన్ని పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన గౌరవ వందనాన్ని పాఠశాల విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత, ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యురాలు సునీత తో కలిసి గౌరవ వందనాన్ని లాంఛనంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత, ప్రిన్సిపల్ పి. విజేత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ మరకంటీ గంగ మోహన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 13 నుంచి 16 వరకు డిస్టిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియం శంభాజీ నగర్, మహారాష్ట్ర లో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-14 పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్య ఊహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బాలుర విభాగంలో పెనకంటి వర్షిత్ రాష్ట్ర జట్టు కెప్టెన్ (సత్యశోధక్ పాఠశాల సిరికొండ), మర్కంటి నిహాల్ చంద్ర (నారాయణ హై స్కూల్ ఆర్మూర్), పుప్పాల నివాస్ (సాంఘిక సంక్షేమ పాఠశాల బోధన్),తిట్ల రోహన్ (సాంఘిక సంక్షేమ పాఠశాల ఆర్మూర్), బాలికల విభాగంలో కుస్తాపురం అహల్య రాష్ట్ర జట్టు కెప్టెన్ (సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్మూర్), చిక్కాల శ్రీ వర్షిని (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ), కాకర్ల నిహారిక (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముచ్కూర్), పసుల సమన్విత (సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ధర్మారం) పాల్గొంటున్నారు.రాష్ట్ర జట్లకు కోచ్ జడ్పీహెచ్ఎస్ తొర్లికొండ ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ వ్యవహరిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. నాగమణి తెలిపారు. ఇటీవల మెదక్ జిల్లా తూప్రాన్ లో జరిగిన రాష్ట్ర పోటీలలో బాల బాలికలు మొదటి స్థానం సాధించి అధిక సంఖ్యలో జిల్లా క్రీడాకారులు జాతీయ పోటీలలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర జట్టును జాతీయ పోటీలలో ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డి పోటీలకు గోదావరి ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తన శిష్యురాలు గోదావరి సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీలకు ఎంపీగా కావడం పట్ల ఆమెకు శిక్షణను ఇచ్చిన కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా లోని ఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామానికి చెందిన యం. గోదావరి జాతీయ స్థాయి సీనియర్ కబడ్డి ఉమెన్ జట్టుకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డి కోచ్ మీసాల ప్రశాంత్ తెలిపారు. ప్రస్తుతం గోదావరి స్పోర్ట్స్ కోటలో పోలీసు డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తోందన్నారు. జాతీయ స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారిణి ఎంపికవడంపై జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి సురేందర్, కార్యవర్గ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, పలువురు గోదావరిని అభినందించారు. అయితే జాతీయ స్థాయికి ఎంపికైన తెలంగాణ రాష్ట్ర జట్టులో చోటు సాధించిన గోదావరి హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రశాంత్ వివరించారు.

## భూపతి రెడ్డిని సన్మానించిన బిసిటియు ఉపాధ్యాయ సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సావిత్రిబాయి పూలే పురస్కారాల ఫోటో ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు. ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేస్తూ బిసిటియు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కంచరి రవికుమార్, ఉపాధ్యక్షుడు యు. విజయ్ కుమార్, గౌరవ సలహాదారు డి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల భయాన్ని విడిచిపెట్టాలి...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విద్యార్థులు వార్షిక పరీక్షల సమయంలో ఏకాగ్రతతో చదివి మార్కులు సాధించి పేరు తీసుకు రావాలని తెలంగాణ గురుకుల పాఠశాలల రాష్ట్ర కార్యదర్శి రమణ కుమార్ సూచించారు. గురువారం ఎడపల్లి లోని బాలికల గురుకుల పాఠశాల తనిఖీ చేశారు. పరీక్షలు అంటే భయపడకుండా చదవాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం నిర్దేశించుకుని చదువులో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచిందని,మౌలిక వసతుల కల్పనకు ఎన్నడూ లేనంతగా కృషి చేస్తుందని అన్నారు.ఇందుకు ప్రతిఫలంగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో మంచి భోజనం అందించేందుకు ప్రిన్సిపాల్ లో పర్యవేక్షణ చేయాలన్నారు.రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ను పరిశీలించి అభినందించారు. కిచెన్ గార్డెన్ లో విద్యార్థులు బ్యాచులవారీగా కూరగాయలు పండించడం అభినందనీయమన్నారు.నిజామాబాద్ డైట్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు సమయపాలన తప్పకుండా పాటించి పరీక్షల్లో విజయం సాధించాలని అన్నారు. ప్రతిరోజు సబ్జెక్టుల వారిగా గమనం చేసుకోవాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నందున ఉపాధ్యాయులు పరీక్షలు అంటే విద్యార్థుల భయం పోగొట్టి అనుకూలమైన వాతావరణం తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాశంకర్, వైద్యులు వెంకటరెడ్డి,ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## జాతీయస్థాయి సాఫ్టాల్ పోటీలకు వర్షిని ఎంపిక

### అభినందించిన జడ్.పి.హెచ్.ఎస్ తొర్లికొండ ఎంఈఓ శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థి చిక్కాల శ్రీ వర్షిని నీ మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ అభినందించారు. ఈనెల 13 నుంచి 16 వరకు డిస్టిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, శంబాజీ నగర్ మహారాష్ట్రలో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ -14 పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థిని చిక్కాల శ్రీ వర్షిని పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని శ్రీ వర్షిని నీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన రాష్ట్ర పోటీలలో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలవడానికి కీలకపాత్ర పోషించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ జాతీయ పోటీలలో రాష్ట్ర జట్టు ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలి అన్నారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో రాణించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, కృష్ణ, మాలతి, ఓ ఎస్ శేఖర్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు వాహనదారులకు ఉత్తమమైన సాధనాలు

### నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టి. నారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోడ్డు భద్రత నియమాలు వాహనదారులకు ఉత్తమ సాధనాలు అని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టి. నారాయణ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా స్థానిక నిశిత డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, నియమాలు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టి. నారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సరైన అవగాహన పెంచుకొని తమను తాము రక్షిస్తూ ఇతరులను కూడా హాని కలుగజేయకుండా ఉండటమే నియమావళి లో ఒక భాగమని, ప్రతి వాహనదారుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని, వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ తూచా తప్పకుండా పాటించాలని, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, సరైన మార్గంలో పయనం వంటి వాటిని కచ్చితంగా నేర్చుకుని ముందుకు సాగాలని రోడ్డు భద్రత నియమాలు వాహనదారులకు ఉత్తమమైన సాధనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కొండ అమర్నాథ్ పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వక్తగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి చక్కటి ఉదాహరణలు ఇస్తూ విద్యార్థులకు రోడ్డు భద్రతపై సూచనలను చేశారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా చాలా యాక్సిడెంట్లు అవుతున్నాయని అందులో భారత దేశంలో నిమిషానికి ముగ్గురు చనిపోవడం జరుగుతుందని, ఇలా భద్రత నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంతే కాకుండా పోలీస్ కళాబృందం శ్రీనివాస్, సీత ఆధ్వర్యంలో స్కిట్, పాటలు పాడి విద్యార్థులకు చక్కటి అవగాహనను ఏర్పాటు చేసి అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యక్రమ కార్యా నిర్వహణ అధికారి సుధీర్ గుప్త, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ సాయిలు, సభ్యులు గురుప్రీత్ సింగ్, తులసీదాస్ పటేల్, జ్ఞాన ప్రకాష్, నర్సింగ్ రావు, జుగల్ సోనీ, జితేంద్ర మలాని, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూజీసీ ముసాయిదాను వ్యతిరేకిస్తూ పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా తయారు చేసిన యూజీసీ ముసాయిదాను వ్యతిరేకిస్తూ తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మినీ సెమినార్ హాల్ లో పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన తే.యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ ఇది వరకు ప్రభుత్వాలు యూజీసీలో అనేక మార్పులు చేశారని,నేడు యుజిసి లో ఫెడరల్ స్ఫూర్తి,సైంటిఫిక్ టెంపర్ కి వ్యతిరేకంగా విద్యావ్యవస్థలో మార్పులు చేస్తున్నారని, రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల నిర్వహణ, నియామకాలు చేపట్టే ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం యూజీసీకి అప్పగిస్తోందని, నూతన ముసాయిదా ను అమలు చేస్తే రాష్ట్రాలు యూనివర్సిటీ ల స్వయం ప్రతిపత్తి నీ కోల్పోవాల్సి వస్తుందని, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే విధానాలను విద్యలో ప్రవేశపెడుతున్నారని ఉన్నారు. తమకు అనుకూలంగా ఉండే సిలబస్ ను రూపొందించి ప్రవేశపెడుతున్నారని, పిహెచ్డి ప్రవేశాలకు ఇదివరకే సెట్‌ను తొలగించిన పరిస్థితి ఉందని అన్నారు. యుజిసి ముసాయిదాను ఉపసంహరించుకోనేవరకు విద్యార్థి సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ తే. యూ కార్యదర్శి పృథ్వీ రాజ్, ఎన్ ఎస్ యు ఐ తే. యూ అధ్యక్షులు సాగర్ నాయక్, పి డి ఎస్ యు తే.యూ నాయకులు ప్రిన్స్,రాకేష్, హుస్సేన్, ఆకాష్, దినేష్, దేవిక పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/14/2025 6:58 AM Page 5



# ఇన్నర్ వీల్ సేవలను సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలను సాధించాలి

## ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ప్రేమలత



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ స్థాయిలో ఒక మహిళా క్లబ్ గా ఏర్పడిన ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అందుకు అనుగుణంగా సత్ఫలితాలను సాధించాలని ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ప్రేమలత పిలుపు నిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోట గల్లీలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కస్బాగల్లిలో ఏర్పాటు చేసిన హ్యాపీ స్కూల్ డిక్లరేషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఇన్నర్ విల్ క్లబ్ తో పాటు రోటరీ క్లబ్ సమాజ సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ప్రపంచ స్థాయిలోనే గుర్తింపు పొందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థల్లో ముందు వరుసలో ఉన్నాయన్నారు. అయితే తమ సంపాదనలో నుంచి 30 శాతం ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల కోసం సభ్యులముగా కేటాయిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రథ మంగా ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఈ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్తంగా ముందుకు వచ్చి సుమారు 2 లక్షల 30 వేల ఖర్చుతో పాఠశాల భవనానికి నూతన రంగులతో హంగులు దిద్దడమే కాకుండా మరుగుదొడ్ల నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, తరగతి గదులకు తలుపులు, త్రాగునీటి సౌకర్యానికి కుళాయిల తోపాటు మరెన్నో మౌలిక వస్తువులను కల్పించామని తెలిపారు. దీనికోసం ఇన్నర్ వీల్ క్లబ్ మహిళ లంతా అంకిత భావంతో నిధులను సమకూర్చి భావితరాల కోసం పాటు పడుతున్నట్లు ఆమె వివరించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ విద్య పట్ల, ఉపాధ్యాయుల పట్ల, విద్యార్థుల పట్ల ప్రత్యేక గౌరవం ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అధికంగా పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటారని వారి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని కోరారు.అనంతరం పాఠశాల యాజ మాన్యం ఆధ్వర్యంలో ఇన్నర్ విల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ప్రేమలతను ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్య దర్శులు రూపా మిట్టల్,కవిత అగర్వాల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షురాలు వైష్ణవి రాచకొండ,స్వప్న ఆత్రేజ, ప్రసన్న కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దర్శించుకుని ముందుకు సాగాలి..సబ్ కలెక్టర్ కిరణ్మయి..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ లో డివిజనల్ స్థాయి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో పదో తరగతి వసతి గృహ విద్యార్థులకు విజయ స్ఫూర్తి ప్రేరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.విద్యార్థుల కు పదవ తరగతి ఎంతో కీలకమని, కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఎంత బాగా చదివితే, అంత మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్లు గంగా సుధా,విజయభారతి, విజయశాంతి, లక్ష్మణ్, శివరాం, పవన్, శారద, చంద్రకాంత్, సందీప్, కృష్ణ, శాంతి, దశరథ్, సంధ్య, గంగా వీణ, కృష్ణ ప్రసాద్, శ్యామ్, చక్రధర్ ,వెంకటేశం తో పాటు వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశం

- బోధనలో బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగించాలి
- కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శోభారాణి

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించినట్లు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు శోభారాణి తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు సంబంధించి టి.ఎల్.ఎమ్ (బోధనాభ్యసన సామాగ్రి) ప్రదర్శించడం జరిగింది. వీటిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి, న్యాయనిర్ణేతలు పరిశీలించి సబ్జెక్టు వారిగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోధనోపకరణాలు ఉపయోగించి బోధన చేయడం వలన విద్యార్థులకు సులభతరంగా బోధించవచ్చని, విద్యార్థులకు అభ్యాసన పట్ల ఆసక్తి కలుగుతుందని, విద్యార్థులు సృజనాత్మకత పెరుగుతుంది కాబట్టి తప్పకుండా అన్ని పాఠశాలలో ప్రతి పాఠ్యాంశాన్ని బోధిస్తున్నప్పుడు వాటిని ఉపయోగించాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి టి.ఎల్.ఎమ్ తయారు చేసిన ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించారు. ప్రతి నెల మూడవ శనివారంలో టీచర్స్ మరియు పేరెంట్స్ మీటింగ్ పెట్టి విద్యార్థుల విద్య అభివృద్ధిపై చర్చించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం, విద్యలో వెనుకబడిన పిల్లలకు, విద్యార్థుల హాజరుపై ప్రత్యేక మైన శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ టిఎల్ఎం మేళా పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సూరయ్య, దత్తు రాజు, మంజుల, దామోదర్, సి అర్ పి సత్యనారాయణ, ఉపాధ్యాయులు అపర్ణ, శైలజ, సుజాత, శైలజ,సరిత,



ధూప్య రాథోడ్, స్వప్న, సాయి చందన, హరీష్, అనిల్, రమాదేవి, దర్శన్, ప్రశాంత్ గౌడ్ సంధ్యారాణి, పద్మ,శైలజ, అమరేశ్వరి ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# పైడిమల్‌లో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త – వర్ని

వర్ని మండలం పైడిమల్ గ్రామంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము చేశారు. ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడము జరిగింది ఈ యొక్క శిబిరానికి పశుగణాభివృద్ధి సంస్థ వారు పశుసంవర్ధక శాఖ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధుల పశువులకు 24 కృత్రిమ గర్భధారణ, 4 సాధారణ చికిత్స ఆరు నట్టల నివారణ 22, మొత్తం 56 పశువులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.సతీష్, 56 పశువులకు వివిధ రకాల పశువులను పరీక్ష చేసి మందులను అందజేశారు. పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ మాజీద్ హైమద్ శిబిరానికి విచ్చేసి రైతులకు మంచి ఎదలో ఉన్న పశువులకు లింగ గర్భధారణ వీర్యము అనగా సెక్స్ సాటర్డే సిమెన్స్ వేయించుకోవాలని తెలిపారు. కృత్రిమ గర్భాధారణ గాని దున్న దాటించినా గానీ అది ఏదూడ పుడుతదో తెలియని పరిస్థితి ఇప్పుడు అలా కాకుండా టెక్నాలజీ ద్వారా ఆడకణాలు సపరేట్‌గా చేసి వాటిని ఆసుపత్రికి గానీ గోపాలమిత్రులు గాని సప్లై చేయడం జరుగుతుందని మంచి ఎదలో ఉన్న పశువులకు ఆ వీర్యము వేయించుకున్నట్లయితే ఆ గేదకు 90 శాతం ఆడదూడనే పుడతుందని రైతులకు సలహా సూచనలు తెలియజేశారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి, గోపాలమిత్రులు ప్రవీణ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.


# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లో నిర్వహించినటువంటి పలు వివాహ వేడుకల్లో గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. అయిన వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు .

# నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:

సదాశివ్ నగర్ మండల్ జనగామ గ్రామంలో ఏనుగు రవీందర్ రెడ్డి వ్యక్తిగత వాహన చోదకుడి రమేష్ జనగామ స్రవంతి నిశ్చితార్థానికి గురువారం హాజరైన ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ(కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ) ఏనుగు మంజుల రెడ్డి,కుమారుడు ఏనుగు నిఖిల్ రెడ్డి ,కుటుంబ సమేతంగా హాజరై నూతన కాబోయే వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.మార్కెట్ కమిటీ చైర్మన్ అంజవ్వ గణేష్, డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నందు పటేల్,పటాన్ అంజత్ ఖాన్,మాలెపు వెంకట్ రెడ్డి, పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (ఉద్యమపురం బాన్సువాడ డివిజన్ ప్రధాన సలహాదారు) హర్షవర్ధన్, పాండు ముదిరాజ్, అరిగేసాయిలు, అంబర్ సింగ్,మందకాశిరం (దుర్గమ్మ కాలనీ),బండి పెద్ద సాయిలు, రఫిక్,మంజూర్,పటాన్ గౌస్ ఖాన్,మంద కాశీరాం,నవీన్ రెడ్డి,గంగప్ప పాల్గొన్నారు.

# జుక్కల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాలను కల్పించండి

## పిడిఎస్‌యు టిఎస్పి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిఎంకి వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోగల జుక్కల్ మండల విద్యార్థులు తమ చదువును ముగించుకొని దోస్పల్లి బంగారు పల్లి గ్రామాలకు వెళ్లే క్రమంలో జుక్కల్ మండలానికి పెద్దగా లేకపోవడం వల్ల విద్యార్థుల ప్రయాణం ఆటోలలో ఆటో టాప్ పైన కూర్చొని ప్రమాదకర పరిస్థితులలో ఇంటికి చేరుకోవాల్సి వస్తుందని తమ తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారని అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను బాన్సువాడ డిపో మేనేజర్ గారు గమనించి వెంటనే బస్సు సౌకర్యాలను కల్పించాలని విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, పి డి ఎస్ యు (ఎస్) జిల్లా అధ్యక్షులు బాలరాజ్ ఆర్టీసీ డి ఎం కి వినతిపత్రం అందజేయడం జరిగింది. దానికి ఆమె సానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్‌లు పంపిణీ

## తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తాళ్ల సింగారం హైస్కూల్ లో అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు ,విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది నూతనకల్ మండలం తాళ్లసింగారం గ్రామంలోని హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి గార్ల సహకారంతో పరీక్షా ప్యాడ్లు,పెన్నులు, స్కేళ్లు ,పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, జటంగి గణేష్ యాదవ్,సభ్యులు లావుడ్యా శ్రీధర్ నాయక్, మూడ్ మోహన్ నాయక్,మరికంటి అశోక్, పాఠశాల టీచర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హనుమాజీపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని చాత్రు నాయక్ తండా కు చెందిన కమలా బాయ్ –మాణిక్ రావుల ఇంట్లో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. భారీగా మంటలు ఎగిసిపడడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. సుమారు 7 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని వెల్లడించారు.

# కారులో నుంచి రెండు లక్షల రూపాయల చోరీ..

## ఇది బాన్సువాడలో చోటు చేసుకున్న ఘటన..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో కారులో నుంచి రూ.2 లక్షల జరిగింది. కాత్రోత్ చందర్ ఇబ్రహీంపేట్ తండాకు చెందిన వ్యక్తి ఇబ్రహీంపేట్ లొ కస్టమర్ సర్వీస్పాయింట్నిర్వ హిస్తున్నాడు.అతను బాన్సువాడ కు వచ్చి ఎస్బిఐ బ్యాంక్ నుండి 2 లక్షల రూపాయలు డ్ర చేసుకుని కార్లో లోపల డిక్కిలో ఉంచాడు.తన తండాలో గుడిలో పూజ కార్యక్రమాలు ఉండటంతో కొబ్బరి కాయలు కొందామని ఏరియా ఆస్పత్రి ముందు, ఉన్న కొబ్బరి కాయల షాపు దగ్గర కారు ఆపి కొబ్బరి కాయలు కొనడానికి షాపులో వెల్లి వచ్చి చూసే వరకు కార్ డోర్ ఓపెన్ ఉంది డబ్బులు చూసే వరకు డబ్బులు కనిపియ్యలేదు.అక్కడ ఉన్న సీసీ ఫుటేజ్ చూస్తే ముగ్గురు వ్యక్తులు బ్యాంక్ నుండి రెక్కి నిర్వహించి డబ్బులు ఎత్తుకెళ్ళినట్లు తెలిసింది.ఒకతను కొబ్బరి షాపు ముందర వచ్చి చందర్ ను ఫాలో చెయ్యగా ఒకతను బైక్ పై రెడీ ఉన్నాడు ఇంకఆతను అక్కడ ఇక్కడ తిరిగి డోర్ తీసి డబ్బులు తీసుకుని బైక్ పై పరార్ అయ్యాడు.బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు

# ఎంపీడీవోని సత్కరించిన ఎక్స్ ఎంపీపీ పూర్ణయ్య



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన చుంచు శ్రీనివాసరావు ని ఎక్స్ ఎంపీపీ పూర్ణయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 14-02-2025



# జర్నలిస్టులకు డాక్టర్ వివేక్ తీపికబురు...!



- జిల్లాలో ఉన్న జర్నలిస్ట్ లందరికీ ప్రమాదభీమా
- సౌకర్యాన్ని దశలవారీగా కల్పిస్తాం.. కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు మనవంతు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపైన ప్రతి ఒక్కరి పైనా ఉందని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. జర్నలిస్ట్ కుటుంబాలకు అండగా ఉండాలనే ఆలోచనతో, జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు, వారి కుటుంబసభ్యులందరికీ ప్రమాదభీమా కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మొదటి విడతలో యాభైమందికి త్వరలోనే ఈ సౌకర్యం కల్పిస్తామని, అలా ప్రతిసారీ 50మంది చొప్పున జర్నలిస్ట్ లందరూ కవర్ అయ్యేలా చూస్తామన్నారు. భవిష్యత్తులో నూ జర్నలిస్ట్ లకు ఏ సహాయం కావాల్సి వచ్చినా, నా శక్తిమేరకు ఓ సోదరుడిలా జర్నలిస్ట్ లకు చేదోడు వాదోడుగా చేయూతగా ఉంటానని డాక్టర్ వివేక్ స్పష్టం చేసారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ఇబ్బంది వచ్చినప్పుడల్లా పెద్దమనుషతో సహాయం చేస్తున్నారు. ఇలా కాకుండా కుటుంబానికి భరోసా నిచ్చేవిధంగా ఏదైనా మంచి ఆలోచన చేయండని వారంరోజుల క్రితం కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ ను కోరడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ జర్నలిస్ట్ లకు అండగా ఉండేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నారని, మన ఆలోచనకు, అభ్యర్థనకు కార్యరూపం ఇస్తూ స్పష్టమైన ప్రకటన చేసి తాను జర్నలిస్ట్ కుటుంబాల పక్షపాతినని చాటిచెప్పారని ఆనందం వ్యక్తం చేసారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా జర్నలిస్ట్ లకు తీపి కబురు చెప్పిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య పనులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య పనులు గ్రామ కార్యదర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో ముమ్మరంగా జరిగినాయి. పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారం తొలగించడంతో పాటు ,మందులు సంబంధించిన పెట్టెలను పూర్తిగా సేకరించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించినారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామపంచాయతీకి డాక్టర్ వేణుమాధవ్ ,సూపర్వైజర్లు కృష్ణారావు, జ్యోతి రత్న, ఏఎన్ఎంలు సుజాత, నర్సమ్మ, ఆయాలు గ్రామపంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రయాణికులపై ఇంత చిన్న చూపా?

**బస్సు బాధలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రయాణికులపై ఆగ్రహం**

**సందర్శన వేళలో రావాలని**

**సమయం చూసుకొనిదే ఎందుకు వచ్చారని**

**పత్రిక విలేకరిపై సహితం ధ్వజం....**

**స్పందించని బాన్సువాడ ఆర్టీసీ డీఎం సరితదేవి పై**

**చర్యలు తీసుకోవాలంటూన్న ప్రయాణికులు..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నిరుపేద కుటుంబాలు సొంత వాహనం లేక ఆర్టీసీ బస్సుపై ఆధారపడి ప్రయాణం సాగిస్తూ వారి వారి పనులు వెళ్ళదిసు కుంటున్నరు.ఒక్క సారిగా సమయానికి వచ్చే సర్వీసులు రద్దు చేస్తే ఆ ప్రయాణికుల బాధలు వర్ణనహితం.అటువంటి బస్సు బాధలు ఆర్టీసీ డిఎం తో చెప్పుకొని పరిష్కరించుకుందాం బస్సు సర్వీసులను పునరుద్ధరించు కుందామని వెళితే ఆమె అగ్రహానికి ప్రయాణికులకు వేనుతిరగాల్సిన పరిస్థితి తప్పలేదు.స్థానిక విలేకరి తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడ డిపో పరిధిలోని మారుమూల గ్రామమైన గండివేట్ గ్రామ ప్రజలకు ఇంతకు ముందు సాయంత్రం ఒక సర్వీసు, ఉదయం ఒక సర్వీసు ఉండేది అధి ప్రస్తుతం తొలగించడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై పలువురు గ్రామస్తులు లిఖిత పూర్వకంగా డీఎం సరితా దేవిని కలిసి వినతి పత్రాన్ని అందజేద్దామని కార్యాలయానికి వచ్చిన ప్రయాణికులపై సంబంధిత అధికారులు బయట నిలబడాలని తెలపడంతో ఒక గంట పాటు నిరీక్షణ చేశారు. అనంతరం డిఎం ఛాంబర్ ముందు నిలబడీ మేడంని కలుస్తామని అక్కడే ఉన్న అటెండర్ తెలపగా అది విన్న డి ఎం సరితా దేవి ఓపిక లేనిది ఎందుకు వచ్చారని సందర్శన సమయం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని అప్పటివరకు బయట కూర్చోవాలని లేదంటే వెళ్ళిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఇప్పుడు సమయం 12 అవుతుందని అప్పటివరకు వేచి ఉండాలంటే నాలుగు గంటలవుతుంది తెలుపగా బయటకు వెళ్లిపోవాలని బెదిరించడంతో తిరిగి వెళ్ళిపోక తప్పలేదు. కొన్ని సమస్యలపై డి ఎం సరితా దేవి నీ కలవడానికి వచ్చిన విలేఖరి జరిగిన తతాంగ్రన్ని గమనించి తనపై ఆమె ప్రవర్తన ఎలా ఉంటుందని డీఎం ను కలవానికి తాను విలేకరిని అని అటెండర్ కు తెలపడంతో ఆమె సమాచారం ఇచ్చారు.అయినప్పటికీ ఇప్పడి వరకు చెప్పినాను కదా?అర్థం కదా? నాలుగు గంటలకు రమ్మను అని బెదిరించడంతో విలేకరి సహితం వెనుతిరగక తప్పలేదు. ప్రయాణికులకు బెదిరిస్తూ వారిపై చిన్న చూపు చూస్తున్న ఆర్టీసీ డిఎం సరితా దేవి పై చర్యలు తీసుకోవాలని గండివేట్ స్థానిక యువకుడు చిలుక సుమన్ విలేకరులను వేడుకున్నారు.

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బోధనలో మార్పు రావాలి

**మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు.**



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా విద్యార్థులకు బోధన చేయడంలో కూడా మార్పులు రావాలని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు సూచించారు. ఆయన నాగులవంచ, కొదుమూరు,చింతకానిలో జరుగుతున్న టిసి క్లాసుల సమావేశంలో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు బోధనలో మార్పులు జరుగుతాయని ఆ మార్పులను ఉపాధ్యాయుడు పసిగట్టి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేసి, విద్యార్థులను చక్కటి పౌరులుగా ఉన్నత విద్యను అభ్యసించుట కొరకు తొలిమెట్టుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. అనేక రకాలుగా ఒత్తిడి ఉన్నప్పటికీ విద్యార్థులకు బోధన చేయటం అనేది చక్కటి అవకాశం అని, ఆ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని ఉపాధ్యాయులు బోధన చేయటం అనేది ఒక అదృష్టంగా భావించవలసి ఉంటుందని ఆయన తెలిపారు. బోధనలో బోధన ఉపకరణాన్ని ఉపయోగించవలసిన అవసరం ఉందని, అలా ఉపయోగించినప్పుడు విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కనపర్తి వెంకటేశ్వరరావు,మూడు టీసీల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు .

## వచ్చే సర్పంచి ఎంపిటిసి ఎన్నికల్లో కోతులను పట్టుకెళ్ళిన వారికి మా ఓటు

**కోతుల కుక్కల బెడదతో అల్లాడుతున్న ప్రజలు**

**కొన్ని సంవత్సరాల నుండి ఈ లొల్లితో తట్టుకునే**

**స్థితి లేక రైతులు పంటలను వదిలివేశారు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో గత కొన్ని సంవత్సరాల నుండి వానర సైన్యం నెల నెలకు పెరిగిపోతుండగా వాటిని నియంత్రణ చేసే వారు లేక రైతులు పూనాస పంటలైన కూరగాయలు చెనిక్కాయ, జొన్న, సద్దలు, మొక్కజొన్న పంటలు అంతరించిపోయాయి. ఇక గ్రామాలలో తిరగాలన్న ఎక్కడ చూసినా వానర సైన్యమే ఇక మేము మా పిల్లలు ఏ వీధిలో ఎప్పుడూ ఏమి జరుగుతుంది అని ఎక్కడ మాపై కోతులు దాడి చేస్తాయి అనే భయంతో వణికి పోతున్నారు. గత కొన్ని నెలల నుండి ఎంతోమంది పిల్లలను పెద్దలను కోతులు కలవడం మరొకపక్క కుక్కలు గుంపులు గుంపులుగా తిరిగి వాటికి ఆహారం దొరకనప్పుడు మూగజీవాలపై గొర్రెలు మేకలు, కోళ్లు వాటిని వేటకు వెళ్ళినట్టుగా చిత్రహింసలు పెట్టి పికి పారేస్తున్నాయి. ఇలా ఎన్నో గ్రామాలలో రైతులకు గొర్రెలు మేకలు కుక్కల వారితో ఎంతో నష్టం వాటిల్లుదాన్ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండల ప్రజలు రైతులు కోరుతున్నారు. ఈరోజు రైతులు పంటలు పండించుకోవడానికి కోతుల బెడదతోని కొండలను సాధుతూ ప్రత్యేకంగా కొన్ని డబ్బులను వెచ్చించి కొన్ని గ్రామాల ప్రజలు రైతులు కోతుల బెడద లేకుండా చేసుకుంటున్నారు. రైతులు ఎన్నో నష్టాలు వాటిలినప్పటికీ ఈరోజు గ్రామాలలో కోతుల బెడదతో ఎన్నో పంటలు అంతరించిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా విచారకరమన్నారు. ఎన్నోసార్లు పత్రికలలో జిల్లా అధికారుల ముందు మండల అధికారుల ముందు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం నష్టదాయకంగా మారిందన్నారు. మేము ఇక ఈ కోతులతో అంతర్ పంటలు పండించేది ఎలా... ఇప్పటికే జామ తోటలు మామిడి తోటలు నిమ్మ తోటలు కోతుల బెడదతో వాటిని తొలగించి పొలాలను చేయడం జరుగుతుందన్నారు. కావున ఇప్పటికైనా గ్రహించి గ్రామ పెద్దలు రాబోయే సర్పంచి ఎంపీటీసీ ఎన్నికలలో నిలబడే నాయకులు మా గ్రామాలలో కోతుల బెడద కుక్కల బెడద లేకుండా చేయాలని కోరుతున్నారు ఇక మీరు ఓటు కోసం మాకు ఏమి సహాయం చేయకున్నా ఏమీ లేదు కానీ మా గ్రామాలలోని కోతులను లేకుండా చేస్తే చాలు అదే పదివేలు అంటున్న మండల ప్రజలు రైతులు..

# జరగాల్సింది రీసర్వే కాదు రీపోలింగ్

- ఎలక్షన్ ఎప్పుడు జరిగినా ప్రజల సెలక్షన్ కేసీఆరే
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలిద్దరూ ఐరన్ లెగ్ లే
- సగానికిపైగా రాష్ట్రాలలో పత్తా లేకుండాపోయిన కాంగ్రెస్
- రేవంత్ మొహం చూడడానికే ఇష్టపడని రాహుల్
- సీఎం 32 సార్లు ఢిల్లీకి పోయినా దొరకని రాహుల్ అపాయింట్ మెంట్
- కులగణన రిపోర్టు పట్టుకెళ్లినా రేవంత్‌ను పట్టించుకోని అధిష్టానం
- ఆరు హామీలపై ప్రశ్నిస్తారనే భయంతోనే రాహుల్ వరంగల్ పర్యటన రద్దు
- విలేకరుల సమావేశంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రీసర్వేలు, వాయిదాల పద్ధతి లేకుండా ఏ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు జరగాల్సింది రీసర్వే కాదు... రీపోలింగ్ అని స్పష్టం చేశారు. ఎలక్షన్ ఎప్పుడు జరిగినా ప్రజల సెలక్షన్ కేసీఆరేనని, రేవంత్ రెడ్డిని ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లిద్దరూ ఐరన్ లెగ్ లేనని,వారెక్కడ కాలు పెడితే అక్కడ కాంగ్రెస్ బుగ్గి పాలై బొగ్గులుగా మారుతోందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పాదమహిమ వల్ల ఇప్పటికే సగానికిపైగా రాష్ట్రాలలో కాంగ్రెస్ పత్తా లేకుండా పోయిందన్నారు. ఇటీవల కేరళ వెళ్లిన సందర్భంగా హర్యానాలో కాంగ్రెస్ ను ఓడించిన ఆప్ ను ఢిల్లీలో కాంగ్రెస్ ఓడించింది చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మేధస్సు చూసి కాంగ్రెస్ అధిష్టానమే నివ్వెర పోయిందన్నారు. అయితే మహారాష్ట్రలో మూడు ప్రధాన పార్టీలతో కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ ఎందుకు ఘోరంగా ఓడిపోయిందో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. రాహుల్ గాంధీకి రైఫిల్ రెడ్డి బాగోతాలన్నీ తెలిసిపోయాయని, అందుకే రేవంత్ మొహం చూడడానికి కూడా రాహుల్ ఇష్టపడటం లేదని ఆయన అన్నారు. సీఎం 32 సార్లు ఢిల్లీ పోయినా రేవంత్ కు రాహుల్ అపాయింట్ మెంట్ దొరక లేదన్నారు. తాజాగా కులగణన రిపోర్టు పట్టుకెళ్లినా రేవంత్ ను కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోలేదని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆరు హామీలపై ప్రశ్నిస్తారనే భయంతో పాటు రేవంత్ మొహం చూడటం ఇష్టం లేకనే రాహుల్ వరంగల్ పర్యటన రద్దు చేసుకున్నార న్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు జరగక పోవడం, రుణమాఫీ, రైతు భరోసా, పెన్షన్లు, తులం బంగారం, ప్రతీ మహిళలకు రూ.25వందలు వంటి ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సివస్తుందనే భయంతో రాహుల్ గాంధీ తెలంగాణకు రావడానికి భయపడుతున్నారని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ తీరును చూసి సీఎంను మార్చడానికే ఇదంతా అని కాంగ్రెస్ లో గుసగుసలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ లో మళ్లీ అదే ముఠాల సంస్కృతి రాజుకుంటున్నదని ఆయన తెలిపారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి నేతలు ఎవరికి వారే గుంపులుగా విడిపోయి ఢిల్లీలో సీఎం పదవి కోసం పైరవీలు చేసుకుంటూ పాలనను గాలికొ దిలేసారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ రాష్ట్రానికి సుస్థిర పాలన అందిస్తే రేవంత్ రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేస్తున్నార న్నారు. కాగా రేవంత్ రెడ్డి ఉద్దేర బేరగాడు అని ప్రజలు చెప్పుకుంటున్నార న్నారు. కొర్రీలు, వాయిదాల పద్ధతి లేకుండా ఏ పథకం అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. గతంలో కేసీఆర్ మాటిస్తే అది అప్పటికప్పుడే అమలయ్యే పరిస్థితి ఉండేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసాగించడం లో ఆరితేరిన చెయ్యి. మహాత్మా గాంధీ పేరు చెప్పి గద్దెనెక్కిన ఈ డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ప్రజలు ఎండగట్టాలి. దశాబ్దాలపాటు కన్నీటి పాలైన తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్నారు. తలకింద పెట్టి తపస్సు చేసినా రేవంత్ ను ఇక తెలంగాణ ప్రజలు నమ్మరు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు జీరో వస్తుంది. హామీలు అమలు చేయని కాంగ్రెస్ నాయకులను గ్రామ పొలిమేరల్లోకి రాకుండా తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ బీజేపీ లు కలిసి పోటీ చేసినా వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ విజయాన్ని అడ్డుకోలేరన్నారు. రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా కారు రావాలి, కేసీఆర్ కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సుదం రవిచందర్, రామ్ కిషన్ రావు, మాస్త ప్రభాకర్, తెలంగాణ శంకర్ పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-02-2025


# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి : ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో కూకట్ పల్లి స్థానికులు, దాతలు ఇచ్చిన బంగారం , వెండి (బంగారు కీరిటములు/ఆభరణాలు) వస్తువులు అందరి సమక్షంలో ఎండోమెంట్ కమిటీ వారికీ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారుగా 637 గ్రాములు బంగారం, సుమారు 500 గ్రాములు వెండి వస్తువులు అప్పగించడం జరిగింది వీటిని ప్రతి పండుగలకు స్వామివారికి అలంకరించటం జరుగుతుందని అలాగే రామాలయం పక్కన ఉన్న స్థలం యజమానులతో మాట్లాడి వాటికి సంబంధించి బ్రాహ్మణులకు నివాసయోగ్యం కొరకు, వంటశాలగా ఉపయోగించడం కొరకు ఆలోచన చేస్తున్నామని అలాగే 20 అడుగుల హనుమంతు విగ్రహం ఏర్పాటు చేయటానికి శిల్పులు సింపుల్ నుండి డ్రాయింగ్స్ తెప్పించడం జరిగిందని, ఇప్పటికే రామాలయానికి దాతలు ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు ప్రతి పండుగలు వచ్చే భక్తులకు సౌకర్యాలు అన్నీ కల్పించాలని మొదటగా వచ్చిన వారికి పూజలు జరిపించాలని వారికి ఎటువంటి ఇబ్బందులకు తలెత్తకుండా చూడాలని ఈవో సూచించారు రామాలయం అందరిదీ కాబట్టి అందరికీ సమానంగా పూజ జరిపించాలని రామాలయంలో ఇంతక ముందు కన్నా ఆదాయం పెరిగిందని కాబట్టి శ్రీరామనవమి ఇతర పర్వదినాలలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి ఎక్కువ నిధులు వచ్చేటట్టుగా ప్రయత్నించాలని ఈఓ తెలిపారు ప్రసాదం ప్రతిరోజు భక్తులకు అందించాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ. తులసీ రామ్ సూర్యరావు దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం!

## చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి.రమణ



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ స్వాగతిస్తుందని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి.రమణ ఒక ప్రకటంలో తెలిపారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాం అని అన్నారు. మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని కోరుతున్నాం అని అన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతున్నాం అని అన్నారు. సర్వే అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు మరియు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

# కేపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు

## తెలిపిన బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి...





టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కె.పి.హెచ్.బి కాలనీ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలి సి పూల బొకేతో స్వాగతం పలికి శుభా కాంక్షలు తెలిపిన కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందులపు సాయిబాబా చౌదరి..

# పెద్దగట్టు జాతరకు మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి ఆహ్వానం..

## మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కమిటీ సభ్యులు..



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పెద్దగట్టు జాతర ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నది. తెలంగాణలో రెండో అతిపెద్ద జాతర అయిన పెద్దగట్టు జాతరకు మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

# ఫ్రీడం ఆయిల్ కంపెనీ ఎండి ప్రదీప్ చౌదరిని సన్మానించిన ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫ్రీడం ఆయిల్ కంపెనీ ఎండి ప్రదీప్ చౌదరి ని కలిసి వారిని శాలువాతో సత్కరించారు గతంలో తనకు ఇచ్చిన మద్దతు, సి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా చాలా అభివృద్ధి పనులు చేస్తున్నారని బాలాజీనగర్ లో సుమారు 2.5 ఎకరాలు లలో ఫ్రీడం పార్క్ ని అభివృద్ధి చేసారు అని తెలిపారు. రెయిన్బో విస్తా పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో స్కూలు ఏర్పాటు చేయవలసిందిగా వారిని కోరారు వారు సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో సేల్స్ మార్కెట్ మార్కెటింగ్ సేల్స్ మార్కెటింగ్ చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ముగిసిన శ్రీలక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు..

## మల్లయోధులకు కుస్తీ పోటీలు....

టైమ్స్ ఆఫ్ వార్త, ఎడపల్లి







ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈమేరకు గురువారం చక్రతీర్థం (జాతర) పురస్కరించుకుని ఉదయం నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అష్టముఖి కొనేరులో చక్రస్నానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోవెలసిన దుకాణ సముదాయాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి పోయింది. అలాగే ఏళ్ల నుండి వస్తున్న ఆచారం ప్రకారం సాయంత్రం మల్లయోధులకు కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి స్థానిక నాయకుల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. అలాగే గత మూడు రోజులుగా భక్తుల సౌకర్యార్థం జానకంపేట్ గ్రామానికి చెందిన నవీన్ ట్రేడర్స్ యజమాని చిలుక నర్సయ్య శుద్ధిచేసిన త్రాగునీటిని ఏర్పాటు చేసి గ్రామస్తుల మన్ననలను పొందారు. జాతర బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డిలు భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముగియడం పట్ల ఆలయ ఈఓ వేణు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



## నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దు... వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో సుమారు ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,జి.రవి,మరేళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, మహేష్,బషీర్,ఖలీమ్,పుట్టం దేవి,రాజు,శ్రీను,కాలనీ వాసులు పాల్గొన్నారు...

# ఎస్సీ వర్గీకరణ జేపీసీ మండల చైర్మన్‌గా బుచ్చాల మైసయ్య




టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య భువనగిరి మండలం ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ భువనగిరి మండల చైర్మన్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సెంట్రల్ సర్వీసెస్ లలో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయుటకై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గ్రామ స్థాయినుండి ఉద్యమ నిర్మాణం చేపట్టేందుకు జేఏసీ రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తు ఇట్టి కార్యక్రమాన్ని ముందుకు తీసుకపోయేందుకు భువనగిరి మండలంలో అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. భువనగిరి మండలం హన్మ పురం గ్రామానికి చెందిన బుచ్చాల మైసయ్య భువనగిరి మండల చైర్మన్ (జేఏసీ) గాబాధ్యతలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాల లో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీలు నియమించి బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య కోరారు. మండల చైర్మన్ బుచ్చాల మైసయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ చైర్మన్ డప్పు వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు ధర్మారెడ్డి, సిరికొండ శివకుమార్, చిందం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని ఆల్లపాడు,నారాయణపురం మేజర్ పంట కాలువ పరిధిలోనీ మొక్కజొన్న పొలాలను ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరంకు నీరు అందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దిగువ స్థాయిలో గల రైతులు ఎవరైనా నీరు అందకపోతే ఆధర్యపడవద్దని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని చేశారు.నీరు అందని పక్షంలో అధికారులతో మాట్లాడి చివరి ఆయకట్టు భూములకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు ఆత్మ కమిటీ డైరెక్టర్ పాపారావు,రైతులు షేక్ దస్తగిరి,మరిది లింగయ్య,రాయల సురేందర్,ఈఓ గండురజిత పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు

## వైరా ఏసీపీ రహెమాన్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ రహెమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించే విధంగా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్టలను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కావున సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శుక్రవారం, 14-02-2025



## జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో సత్తా చాటిన మానుకోట కుర్రోడు..!

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జేఈఈ మెయిన్స్ 2025 మంగళవారం రోజు ప్రకటించిన ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉమ్మగాని మధు – కృష్ణవేణి ల పెద్ద కుమారుడు వశిష్ట్ గౌడ్ 98.14 శాతం తో అత్యున్నత ప్రతిభ కనపరిచాడు. జేఈఈ మెయిన్స్ లో మంచి ర్యాంకు సాధించిన పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.మొదటి సారి మానుకోట లో జేఈఈ ర్యాంకు సాధించిన వశిష్ట కు మార్గదర్శి బీఈడీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్ కుమార్, మహబూబాబాద్ జిల్లా TUWJ ( IJU ) అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, తోటి జర్నలిస్టులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బర్డ్ ఫ్లు,ఇసుక అక్రమ రవాణా అడ్డుకునేందుకు పటిష్ట బందోబస్తు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బర్డ్ ఫ్లూ వ్యాధి, అక్రమ ఇసుక రవాణాను నివారించేందుకు బోనకల్ సరిహద్దు ప్రాంతంలో అంతర్ రాష్ట్ర బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయబడింది, నూతనంగా ఏర్పాటు చేయబడిన చెక్పోస్ట్ ను మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ గురువారం సందర్శించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని కోరారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైనందున, ఇసుక అక్రమంగా తరలించే అవకాశాలు ఎక్కువగా ఉందన్నారు. ఆకస్మిక తనిఖీల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు,తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం వంటి అక్రమాలపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. చెక్పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బందిని విఆర్ఏలను 24 గంటలు విధులు నిర్వహించేందుకు నియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిర్దావర్-1 గూగులోత్ లక్ష్మణ్,పశు వైద్యాధికారి అన్వేష్, సిబ్బంది

## వక్ఫ్ బిల్లుపై రభస

మొదటి పేజీ తరువాయి)..



రాజ్యసభలోనూ ఇదే వివాదం : రాజ్యసభ ప్రారంభం కాగానే బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. నివేదికలో తమ అసమ్మతి నోట్‌లను తొలగించారంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో సభను చైర్మెన్ జగదీప్ ధన్కర్ 20 నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం సభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు నిరసనను కొనసాగించాయి. వారి నిరసనల మధ్యే నివేదిక రాజ్యసభ ఆమోదం పొందింది. దీంతో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.రాజ్యసభలో జేపీసీ నివేదికపై ప్రతిపక్షాల ప్రశ్నలకు కిరణ్ రిజిజు సమాధానమిచ్చారు. తన మంత్రిత్వ శాఖ సభ్యులు జేపీసీ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యారని, ప్రతిపక్షాలు నివేదికను చదివి, ఆపై స్పందించాలని కోరారు. ప్రశ్నలు లేవనెత్తే వారు కూడా జేపీసీ సభ్యులేనన్నారు. అన్ని అసమ్మతి నోట్‌లను నివేదికలో జతచేశామని, నియమాలు ఉల్లంఘించకుండా నివేదికను సభలో పూర్తిగా ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ వక్ఫ్ బిల్లుపై సభలో ప్రవేశపెట్టిన జేపీసీ నివేదికను ప్రతిపక్షం అంగీకరించబోదని, ఏ పార్టీ అభిప్రాయాన్నీ పరిగణనలోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. చర్చ కోసం బిల్లును వెనక్కి పంపాలని చైర్మెన్‌ను అభ్యర్థించారు. సభ్యుల అసమ్మతి నివేదిక లేకుండానే జేపీసీ వక్ఫ్ (సవరణ) బిల్లు తుది నివేదికను సమర్పించారన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అలాంటి నకిలీ నివేదికలను ఎప్పటికీ అంగీకరించబోమని స్పష్టం చేశారు..డీఎంకే ఎంపీ, వక్ఫ్ జేపీసీ సభ్యుడు మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ విధివిధానాలు పక్కకు పెట్టి అన్ని సమావేశాలు హడావుడిగా నిర్వహించారన్నారు. ప్రతిపక్షాల సవరణల్లో ఒక్కటి కూడా ఆమోదించలేదని తెలిపారు. జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ మాట్లాడుతూ జేపీసీ పక్షపాతంతో వ్యవహరించిందని విమర్శించారు. ప్రభుత్వం వక్ఫ్ భూములపై కన్నేసిందని, ఇదిలాగే కొనసాగితే అన్య మతాల ఆస్తులను సైతం లాగేసుకునే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఈ నివేదికకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ వాకౌట్ చేసిందని తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదికను పునఃపరిశీలించి, దానిని నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు ఇచ్చిన అన్ని సూచనలు తిరస్కరించి, అధికార పార్టీ సూచనలు అంగీకరిస్తే జేపీసీ వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్ మాట్లాడుతూ ఈ నివేదికకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయన్నారు.

# బ్యాంకును వీడని కరెంట్ కష్టాలు..

- 12 రోజులుగా లావాదేవీలు బంద్
- బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం .. పట్టింపు లేని తనం
- ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు









టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు ఉంది ఉత్తునూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పరిస్థితి.. బ్యాంకులో డబ్బు ఉన్న నగదు క్రయ విక్రయాలు జరిపేందుకు కరెంటు లేక లావాదేవీలు ఆగిపోతున్నాయి. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరెంట్ కష్టాలతో బ్యాంకు తెరిచే ఉన్న లావాదేవీలు మాత్రం జరగడంలేదని బ్యాంకుకు వచ్చిన ప్రజలు తెలిపారు. బ్యాంకు పరిధిలోని ఖాతాదారులు, ప్రజలు నగదు తీయడం వేయాలనుకొనే వారికి నిరాశే ఎదురయింది. బ్యాంకు పరిధి లోని గ్రామాల ప్రజలు, ఖాతాదారులు పనులు వదులుకొని రోజు బ్యాంకు చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నామని వాపోయారు. 12 రోజులు గడుస్తున్న అధికారులు నిర్లక్ష్యం వీడకపోవడంపై మండి పడుతున్నారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ కు "టైమ్స్ ఆఫ్ వార్త" ఫోన్లో వివరణకు సంప్రదించగా ఫోన్ స్విచ్ ఆఫ్ ఉండి అందుబాటులోకి రాలేదు. జనవరి 26న జాతీయ జెండా ఎగరవేయకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. బ్యాంకు అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఖాతదారులు, ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు స్పందించి ఖాతాదారులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

## భవిష్యత్తు ఏఐదే..

మొదటి పేజీ తరువాయి)..



మెట్రో రైలు విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, విద్యుత్తు వాహనాల ఉత్పత్తి కేంద్రంగా, క్వాంటమ్ ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్ రంగాలతో పాటు మూసీ పునరుజ్జీవన పథకం సదుపాయాల కల్పనలో భాగమన్నారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో హైదరాబాద్ అనుబంధం మూడు దశాబ్దాల నాటిదనీ, తాజాగా 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన భవనం నిర్మించడం ద్వారా తన అంకితభావాన్ని చాటుకుందని ఆయన ప్రశంసించారు. రూ.15 వేల కోట్ల పెట్టుబడితో భారీ ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. దేశంలోనే హైదరాబాద్‌ను అతిపెద్ద డేటా సెంటర్ల హబ్‌గా మారుస్తోందని కొనియాడారు. 'ఏఐ సిటీలో తమ కృత్రిమ మేధ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించడం తమ ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనం. సాంకేతిక దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌లను ప్రపంచ టెక్నాలజీకి అందించిన ఘనత ఈ నగరానిది. నూతన ఆవిష్కరణలకు మూలస్థంభంగా స్థానం సంపాదించుకుంది. ప్రపంచంలోని ప్రతి మూలన జరిగే సాంకేతిక విప్లవానికి ఈ నగరం ఏదో రకంగా భాగస్వామిగా ఉంటోంది. ఇక్కడితో మేం సంతృప్తి చెందడం లేదు. ఇది ఒక ఆరంభం మాత్రమే కాదు. సుదీర్ఘ ప్రస్థానానికి రహదారులు వేస్తున్నాం. 52 ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, 30కి మించిన విశ్వవిద్యాలయాలు, 6 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సులు, 60 లక్షల మంది ఉత్సాహం ఉరకలెత్తే శ్రామికశక్తితో హైదరాబాద్, తెలంగాణా వెలుగు లీనుతోంది. 90 లక్షల ఇండ్లను డిజిటల్ కనెక్టివిటిలోకి తీసుకొస్తున్నాం%ొ%' అని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

మొదటి పేజీ తరువాయి)..

ప్రమాదం ఉందని అధిష్టానం గుర్తించినట్టు తెలుస్తోంది. దీంతో సరిగ్గా మోడీ అమెరికా పర్యటనలో ఉండగా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు.మెయితి, కుకి వర్గాల మధ్య గత రెండేళ్ళుగా సాగుతున్న హింసాకాండ కారణంగా మణిపూర్‌లో శాంతి భద్రతలు దిగజారాయి. అయినా పధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఈ రెండేండ్లలో అనేకసార్లు విదేశాలకు పయనమయ్యారు కానీ బిజెపి పాలనలో రగులుతున్న మణిపూర్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. కనీసం తమని ఓదార్చే ప్రయత్నం చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తూనే ఉన్నారు.

### రాజకీయ ఒత్తిడితోనే

రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) ప్రకారం రాష్ట్ర శాసనసభలు చివరిసారిగా సమావేశమైన ఆరు నెలల్లోపు సమావేశమవ్వాలి. మణిపూర్‌లో చివరి అసెంబ్లీ సమావేశం 2024 ఆగస్టు 12న జరిగింది. కానీ బుధవారంతో అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి గడువు ముగిసింది. వాస్తవానికి ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో సోమవారం ప్రారంభం కావాల్సిన బడ్జెట్ సమావేశాన్ని గవర్నర్ అజరు భల్లా ఆదివారం నిలిపివేశారు. తన ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని, కీలకమైన బల పరీక్షను ఎదుర్కొనేందుకు కేవలం ఒక రోజు ముందుగా బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ఇలాంటి మరెన్నో కారణాలతో బీరెన్ సీఎం పదవికి రాజీనామా చేయక తప్పలేదు. 2023 మే లో మణిపూర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన నేపథ్యంలో స్వపక్షంతో పాటు సంకీర్ణంలోని భాగస్వామ్యపార్టీలు కూడా ఆయనను తొలగించాలని నిరంతరంగా డిమాండ్ చేశాయి. ప్రతిపక్షం నుంచి పెరుగుతున్న ఒత్తిడి మధ్య ఆయన రాజీనామా చేశారు.

## పింక్ బుక్ రాజకీయాలను తెరలేపిన ఎమ్మెల్సీ కవిత



మొదటి పేజీ తరువాయి)..

రిపేర్ చేసి కాళేశ్వరం ఎస్ ఆర్ ఎస్ పి రిజర్వాయర్ల ద్వారా చెరువులను పొగినీటితో నింపి అన్నదాతలకు ఆదుకోవడం జరిగిందని వివరించారు. కరువుతో అల్లాడిపోయిన కరువు విడత ప్రాంతమైన ఆలేరు నియోజకవర్గం ప్రజలు రైతులను ఆదుకోవడం కోసం గోదావరి జలాలను అందించడమే గాక మిషన్ భగీరథ ద్వా రా ఇంటింటికి తాగు నీరు అందించామనారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాసేవకు సేవలందించడం మరచి పర్సంటే జీలు కమిషన్లపై దృష్టి కేంద్రీకరిస్తు,దోచుకోవడం దాచుకోవ డమే పనిగా వ్యవహరిస్తున్నారని కవిత ఆరోపించారు.బీసీ రిజర్వేషన్లపై కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముందుకు పోవాలి.. ఎంప్లాయిస్ కు, ఎడ్యుకేషన్ కు,,పొలిటికల్ రిజర్వేషన్ లపై, వేరువేరుగా బిల్లులు పెట్టి వాటికి చట్టబద్ధత కల్పించాలనీ ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులపై ఎవరైనా న్యాయస్థానాలకు ఆశ్రయిస్తే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణాత్మకంగా బి సి రిజర్వేషన్లు అమలు చేయాలని కవిత కోరారు.. లేదంటే కాంగ్రెస్ పార్టీ బీసీల ద్రోహి పార్టీగా చరిత్రలో మిగిలిపోనున్నదని ఆమె గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల చట్టాన్ని తీసేసి ప్రతి ఒక్కరు పోటీపడే విధంగా నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని కవిత అన్నారు. గురుకులాల విద్యాసంస్థల్లో విద్యా ఆభ్యాసిస్తున్న విద్యార్థులు సూసైడ్ చేసుకొన్న 66 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆమె అన్నారు.రోజుకో ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం అవుతున్నా. ప్రభుత్వంలో చలనం లేదనీ.. ప్రభుత్వ బడులను పట్టించుకునే వారు లేక శిథిలైమైపోతున్నాయని రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయ్యారయ్యాయని ఆమె వివరించారు.బిసి రిజర్వేషన్లపై ముందుకు పోయేలా పోరాటం చేసింది తమ పార్టీ,మన బీసీ బిడ్డల విజయమని ఎంఎల్ సి కల్వకుంట్ల కవిత తెలిపారు.ఈ సమావేశాలలో మాజీ మంత్రి రాజయ్య, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన క్యామ మల్లేశం, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత, బోళ్ళ శివకుమార్, టిఆర్ఎస్ మహిళ నాయకులు, జనగాం, భువనగిరి టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 19న బిఆర్ఎస్ భేటీ

మొదటి పేజీ తరువాయి)..

ప్రధానంగా చర్చ జరుగనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం కార్యకర్తలు శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహాలు, విధానాలపై ఈ విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో చర్చించనున్నారని తెలిపారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ కశ్చితంగా హాజరుకావాలని కెటిఆర్ పార్టీ శ్రేణులను కోరారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999